# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




ఎమ్మెల్యే యెన్నంను కలిసిన గెజిటెడ్ హెచ్ఎం నూతన కార్యవర్గ సభ్యులు

## విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 10 ప్రభాతవార్త : విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ఆదివారం గెజిటెడ్ హెడ్మాస్టర్స్ నూతన కార్యవర్గ సభ్యులు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేకు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఏ సమస్యలున్న ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్‌కుమార్‌తో పాటు అధ్యక్షులు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి జగదీష్‌కుమార్, ట్రెజరర్ అబ్దుల్ హక్, రామకృష్ణ, గోపాల్, రామలింగం, రామచంద్ర, వెంకట్‌రాములు, రాజేశ్వర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు ఉండొద్దు..

**సర్వే విజయవంతం చేయాలి: జోగులాంబ కలెక్టర్ సంతోష్**

**గద్వాల ప్రతినిధి, నవంబరు 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి తప్పులు దొర్లకొండ సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం గద్వాల మండలంలోని కురువపల్లి గ్రామం లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ఫారంలోని ప్రతి ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలని, పూర్తి అవగాహన చేసుకుని ఫారం నింపాలని అధికారులకు సూచించారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, ప్రజల నుండి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యుమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సర్వే కొరకు 56 అంశాలు ఉన్నాయని ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలన్నారు. విధులలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



గద్వాల మండలం కుర్వపల్లి గ్రామంలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

## పకడ్బందీగా సర్వే చేపట్టాలి

**నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**మక్తల్, నవంబరు 10 ప్రభాతవార్త :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, ప్రజల వివరాల నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో పాటు ఎన్యుమరేటర్లతో ప్రత్యేకంగా మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మక్తల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదుతో పాటు మార్పులు, చేర్పుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రదర్శించాలని బిఎల్ఓలను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జాన్ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు, ఎంపిడిఓ రమేష్, తహసిల్దార్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



సభలో ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

# పాలమూరును సస్యశ్యామలం చేస్తాం




- కురుమూర్తి,మన్యకొండను అభివృద్ధి చేస్తాం..
- ప్రతి నెలా ప్రాజెక్టులపై సమీక్షిస్తాం..
- ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు
- కలెక్టర్లు నివేదికలు తయారు చేయాలి
- కురుమూర్తి స్వామిని దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి
- కొండపైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.110కోట్లతో శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 10, ప్రభాతవార్త, చిన్నచింతకుంట:** పాలమూరును అభివృద్ధి చేస్తామని నమ్మి కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను గెలిపిస్తే పదేండ్లు పాలమూరును పట్టించుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరితో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకముందు రాజగోపురం వద్ద శ్రీ కురుమూర్తి స్వామి కొండపైకి ఘాట్ రోడ్డు మార్గం ఏర్పాటుకు రూ.110 కోట్లతో చేపడుతున్న పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అక్కడి నుండి కొండపై గల ముఖద్వారం వద్దకు చేరుకోగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ బూర్గుల రామకృష్ణారావు తర్వాత పాలమూరు బిడ్డగా తనకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందన్నారు. వలసలకు మారుపేరు పాలమూరు ఉండేదని, కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నా పాలమూరు బీడుగా మారిందన్నారు. 2009లో కేసీఆర్ కరీంనగర్ నుంచి పాలమూరుకు వలస వస్తే మన జిల్లా బాగుపడుతుందని ఆశించి పాలమూరులో ఊరు లేకపోయినా పార్లమెంట్ మన జిల్లా గురించి నోరు తెరవకపోయినా అందరూ ఆశీర్వదించి కేసీఆర్‌ను పార్లమెంట్‌కు పంపిస్తేనే తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన భాగస్వామ్యం ఉందన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నా పాలమూరు ప్రాజెక్టులు జూరాల, కోయిల్‌సాగర్, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పదేండ్లలో పూర్తి కాలేదన్నారు. పాలమూరుకు ఒక్క పరిశ్రమ తేలేదన్నారు. అందుకే వలసలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. నెహ్రూ స్ఫూర్తితో ఆధునిక దేవాలయాలైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఎడారిగా ఉన్న పాలమూరును పచ్చని పైరుతో విలసిల్లేలా చేస్తామన్నారు. ప్రతి నెలా జిల్లా ప్రాజెక్టులను సమీక్షించి జిల్లా ప్రాజెక్టులను పూర్తి చేయడానికి వేగంగా అడుగులు వేస్తున్నామన్నారు. మక్తల్, నారాయణపేట,కొడంగల్ ప్రాజెక్టు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే మక్తల్ నారాయణపేటకు సాగునీరందిస్తామన్నారు. ఏడు దశాబ్దాలైన పాలమూరు వెనకపడ్డదని, చెంతనే కృష్ణమ్మ పారతున్నా సాగునీరు సరిపడా అందడంలేదని, పాలమూరు అభివృద్ధే ధ్యేయంగా అపర భగీరథ ప్రయత్నం చేస్తున్న తమను అడ్డుకోవాలని కొందరు చిల్లర మల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్ర క్షమించదని, చరిత్ర హీనులుగా మిగిలిపోతారని చెప్పారు.

**కురుమూర్తి, మన్యంకొండ అభివృద్ధికి తీసుకుంటా..**

జిల్లాలోని ప్రధాన దేవాలయాలు మన్యంకొండ, కురుమూర్తి దేవస్థానాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు దేవాదాయ శాఖ వారితో చర్చించి నివేదికలు ఇవ్వాలని ఈ రెండు దేవాలయాలను అభివృద్ధి -మిగతా2లో..



కొండపైకి రోడ్డు మార్గానికి శంకుస్థాపన చేస్తున్న సీఎం, మంత్రులు,ఎమ్మెల్యేలు

## కొండలు, గుట్టలు మాయం !

- చెలరేగుతున్న మట్టి మాఫియా..
- యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా
- పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి



అనుమతులు లేకుండా తవ్విన గుట్టలు

**బిజినపల్లి,నవంబరు 10 ప్రభాతవార్త :** మండలంలో కొండలు, గుట్టలు మట్టి భకాసురుల చేతుల్లో కనుమరుగవుతున్నాయి. అనుమతులు లేకుండా దందా యథేచ్ఛగా సాగుతుంది. మండలంలోని కొండలు, గుట్టలుమట్టి మాఫియాతో కరిగిపోతున్నాయి. సహజ సంపదను కొల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు అటువైపు చూడకపోవడంతో అక్రమంగా మట్టిని తవ్వికొండ, గుట్టలను గుల్ల చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకుల మాటున మట్టి మాఫియా చెలరేగిపోతుండడంతో మట్టి అక్రమ రవాణాకు అడ్డులేకుండా పోతోంది. సాధారణంగా చెరువుల, గుట్టల నుంచి మట్టిని తోలుకోవడానికి ప్రభుత్వ అనుమతితో ప్రభుత్వానికి రాయల్టీ (సినరేజి) చెల్లించాలి. ఇందులో ప్రభుత్వ పనులకు సంబంధించి కొంత మినహాయింపు -మిగతా2లో..

## తిరుచ్చివాహనంపై ఊరేగిన వెంకన్న

**దేవరకద్ర,నవంబరు 10 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను దక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## కోనేరులో పడి యువకుడు మృతి

చిన్నచింతకుంట,నవంబరు 10 ప్రభాతవార్త : ఆదివారం తెల్లవారుజామున శ్రీ కురుమూర్తి స్వామి కోనేరు మెట్ల వద్ద స్నానపు కుళాయిల వద్ద స్నానం చేస్తుండగా మూర్ఛ రావడంతో యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై కథనం మేరకు .. దేవరకద్ర మండలం గద్దెగూడెం గ్రామానికి చెందిన ఉప్పరి నరేష్ (27) శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు రాగా ఆదివారం తెల్లవారుజామున స్వామివారి కోనేరు మెట్లపై స్నానపు కుళాయిల వద్ద స్నానం చేసేందుకు వెళ్లగా మూర్ఛ రావడంతో చనిపోయాడు. గుర్తు తెలలియని యువకుడి మృతిపై సామాజిక మాధ్యమాలలో ప్రచారం కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు యువకుడి ఆనవాళ్లు గుర్తుపట్టి శవాన్ని తీసుకెళ్లినట్లు ఎస్సై తెలిపారు. తల్లి నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



మస్తిపూర్ గ్రామంలో పంచాయితీ నిర్వహిస్తున్న గ్రామపెద్దలు

## ప్రాణం ఖరీదు రూ.6లక్షలు..

- వలస కూలిని బైకుతో ఢీ కొట్టిన మైనర్లు ?
- తీర్మాణం చేసిన మస్తీపురంవాసులు

**అమరచింత, నవంబరు 10 ప్రభాతవార్త:** మైనర్లు బైకుపై వెళ్తూ వలస కూలిని బైకుతో ఢీ కొట్టి ప్రాణం తీసేయడంతో ఆ కుటుంబం రోడ్డున పడ్డది. ఈ ఘటన వనపర్తి జిల్లా అమరచింత మండలం మస్తి పురం గ్రామ శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. చెరుకు కోతకు వలస వచ్చిన కూలీకి బైక్ ఢీకొట్టడంతో వలస కూలి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఎర్ర గొండు పాలెం నుండి కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీకి చెరుకుకోత కోసం కోత కార్మికులు వలస వచ్చారు. వీరిలో ఒక బ్యాచ్ మస్తీపురంలో చెరుకుకోతల కోసం పంపారు. శనివారం రైతు పొలంలో చెరుకును కోసిన కూలీలు వాటిని ట్రాక్టర్లోకి లోడ్ చేసి ట్రాక్టర్ పక్కనే నిల్చని తాడు కడుతుండగా మస్తీపురం -మిగతా2లో..

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**లింగాల, నవంబరు 10 ప్రభాతవార్త :** మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగరాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అంబట్‌పల్లి రోడ్డు మార్గంలో వాహనాలు తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఎవరికైనా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపినచో వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన ఒరిజినల్ కాగితాలను తమ వెంట ఉంచుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భావ ప్రచార పరిషత్ ఈస్ట్‌జోన్ కో కన్వీనర్‌గా అంజప్ప

**నారాయణపేట టౌన్,నవంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శ్రీ రామకృష్ణ వివేకానంద భావ ప్రసార పరిషత్ ఈస్ట్ జోన్ కో కన్వీనర్‌గా అంజప్ప ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్ష మహరాజ్ బోదమయానంద స్వామి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి మద్దెల్‌బీడ్ కార్యదర్శిగా పని చేస్తున్న అంజప్పకు తెలంగాణ రాష్ట్ర శ్రీరామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ ఈస్ట్ జోన్ కో కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల స్వామీజీలకు కృతజ్ఞతలు తెలిపారు. రామకృష్ణ మఠం నిర్వహించే ఆధ్యాత్మిక సామాజిక సేవ కార్యక్రమాలను విస్తృత పరిచేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కో కన్వీనర్‌గా ఎన్నికైన తనకు మద్దెల్‌బీడ్ గ్రామ రామకృష్ణ సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రామలింగేశ్వర్ కాంబ్లె ఎన్నిక

**గద్వాల ప్రతినిధి నవంబరు 10 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా రామలింగేశ్వర్ కాంబ్లె ఎన్నికయ్యారు.ఆదివారం జరిగిన జోగులాంబ గద్వాల్ జిల్లా రైస్ మిల్లర్స్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా రామలింగేశ్వర కామ్లే, జనరల్సెక్రెటరీగా జి సుదర్శన్, కోశాధికారిగా జి శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా జీ నరసింహులు ఐజ, ఏం నారాయణ అల్లంపూర్, జాయింట్ సెక్రెటరీ గా వినోద్ కుమార్ గట్టు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సతీష్ కుమార్ ఐజ, దినేష్ ఐజ, ఈరన్న నందిన్నె ఆదివారం జరిగిన జోగులాంబ గద్వాల్ జిల్లా రైస్ మిల్లర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీ రామలింగేశ్వర కామ్లే, జనరల్ సెక్రెటరీగా సుదర్శన్, కోశాధికారిగా జి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా జీ నరసింహులు ఐజ, ఏం నారాయణ అల్లంపూర్, జాయింట్ సెక్రెటరీ గా వినోద్ కుమార్ గట్టు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా సి సతీష్ కుమార్ ఐజ, స్వామి గద్వాల్, దినేష్ ఐజ, ఈరన్న నందిన్నె,మదన్ మోహన్ రెడ్డి గద్వాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రైల్వే ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయం

### యం.డి.కుతూబ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి

**అమరచింత నవంబరు 10 ప్రభాతవార్త :** రైల్వే ఉద్యోగాల భర్తీలో కేంద్ర ప్రభుత్వం చాలా ఏండ్ల నుంచి తెలుగు రాష్ట్రాల యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని, రైల్వే ఉద్యోగాలలో తెలంగాణకు అన్యాయం చేస్తే ఉద్యమిస్తామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జిల్లా కార్యదర్శి యం.డి.కుతూబ్ అన్నారు.అచల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) అమరచింత మున్సిపల్ పరిధిలోని రెండో మూడో వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యం.డి.కుతూబ్ మాట్లాడుతూ... దేశంలో అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ఉద్యోగాల భర్తీకే 13 ప్రాంతీయ భాషల్లో రాత పరీక్షలు నిర్వహిస్తుంటే.. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు (ఆర్ ఆర్ బి) ల ద్వారా భర్తీ చేసే ఉద్యోగాలకు మాత్రం కేవలం ఇంగ్లిష్, హిందీ భాషల్లోనే పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీంతో ఆ ఉద్యోగాలన్నీ ఉత్తరాది వారికే లభిస్తున్నాయని ఆరోపించారు. రైల్వే ఉద్యోగాల్లో స్థిరపడాలన్న తెలుగు యువత ఆశలు నెరవేరడం లేదని వాపోయారు. దీనిపై ఎన్ని విజ్ఞప్తులు చేసినా కేంద్ర ప్రభుత్వంగానీ, రైల్వే శాఖ మంత్రి గానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్ల పరిధి లోని ఆర్ ఆర్ బి ల ఆధ్వర్యంలో 5,696 అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. డిప్లొమా, ఇంజినీరింగ్ లాంటి టెక్నికల్ విద్యలు నేర్చుకున్న నిరుద్యోగ యువతను ఈ పోస్టుల్లో భర్తీ చేయనున్నట్టు నోటిఫికేషన్లో పేర్కొన్నారన్నారు. వీటిలో దాదాపు 750 పోస్టులు సికింద్రాబాద్ ఆర్ ఆర్ బి పరిధిలో భర్తీ చేయనున్నారన్నారు. మెరిట్ తో పాటు కంప్యూటర్ బేస్డ్ టెస్టులు, ఇంటర్వ్యూల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నప్పటికీ అసలైన రాత పరీక్షలను మాత్రం హిందీ, ఇంగ్లిష్ లోనే నిర్వహిస్తున్నారన్నారు. అంటే హిందీ, ఇంగ్లిష్ భాషలు నేర్చుకున్న వారికే ఆర్ఆర్బీ ప్రాధాన్యమిస్తున్నదని విమర్శించారు. త్వరలో జరగనున్న అసిస్టెంట్ లోకో పైలెట్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన రాత పరీక్షలను తెలుగులో రాసేందుకు అనుమతించాలని వారు కేంద్ర ప్రభుత్వం మరియు ఆర్ ఆర్ బీ బోర్డ్ ను డిమాండ్ చేశారు. రైల్వే బోర్డు ఈ సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు వెంటనే స్పందించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ కార్యకర్తలు రవి,రాము, ఉదయ్, కిరణ్ ,మైబూ, చంద్రయుడు,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాస్

**నారాయణపేట టౌన్,నవంబరు 10 ప్రభాతవార్త :** జిల్లాలో బిజెపి పార్టీని పటిష్టం చేయడంతో పాటు రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి సంస్థాగత కార్యశాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ సభ్యత్వం మరింత పెంచాలని కోరారు. సంస్థాగత ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. దాంతోపార్టీని మరింత పటిష్టం చేసి స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకోవాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గదర్శనం చేశారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎ. వెంకట్‌రాములు, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, పున్నంచంద్, ఉదయభాను, రామచంద్రయ్య, గోవర్ధన్‌గౌడ్, రఘువీర్ యాదవ్, నందు నామాజీ, గోపాల్‌రావు, తిరుపతిరెడ్డి, అపిరెడ్డిపల్లి రాము, సాయిబన్న, శ్రీనివాస్, సురేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ : ఎస్సై రాజు

**నారాయణపేట టౌన్,నవంబరు 10 ప్రభాతవార్త :** క్రీడల్లో రాణిస్తే విద్యార్థినీ, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని దామరగిద్ద ఎస్సై రాజు అన్నారు. ఆదివారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలైన జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై రాజుతో పాటు అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ పి. రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి క్రీడలకు పరిమితం కాకుండా, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి మండలానికి మంచి పేరును సంపాదించాలన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడల్లో రాణిస్తే ముమ్మందు నుంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలు ఆడడం వలన మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. అనంతరం ఫైనల్‌లో వత్తుగుండ్ల, బాపన్‌పల్లి గ్రామాల టీములు పోటీపడగా మొదటి బహుమతి వత్తుగుండ్ల టీం కైవసం చేసుకోగా, రెండవ బహుమతి బాపన్‌పల్లి టీం దక్కించుకుంది. దాత పి.రాఘవేందర్‌రెడ్డి ఉత్సవ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్సై రాజు, పి. రాఘవేందర్‌రెడ్డిలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బాపనపల్లి గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సర్వేఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**పెబ్బేరు నవంబరు 10 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో ఆదివారం రోజు మూడో వార్డు బీసీ కాలనీ నందు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పరిశీలించడం జరిగింది. సర్వేను ఏ విధంగా చేస్తున్నారో ఎన్యుమరేటర్ సర్వే ఫామ్ లో వివరాలు ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించి ఎన్యుమరేటర్ పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని తమ యొక్క పూర్తి వివరాలను తెలియజేయాలని, అదేవిధంగా ఎన్యుమరేటర్ లు అంకితభావంతో చాలా చక్కగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం,పెబ్బేరు మండల ఎమ్మార్వో లక్ష్మి, పెబ్బేర్ మున్సిపల్ ఇంజనీర్ గణేష్, ఎంఈఓ ఎస్ జయరాములు, మూడో వార్డు సూపర్వైజర్ రాధా,ఎన్యుమరేటర్ చిన్నరాములు తదితరులు పాల్గొన్నారు.


ఆశీర్వచనం అందజేస్తున్న అర్చకులు


హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు, భక్తులు

# పాలమూరును సస్యశ్యామలం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)
చేసే బాధ్యత తీసుకుంటున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కురుమూర్తి దర్శనం అనంతరం ఏర్పాటు చేసిన సభలో భక్తులనుద్దేశించి రేవంత్ మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి మరో తిరుపతిగా భక్తులు భావిస్తారని అలాంటి మహిమగల శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ భాగ్యంగా భావిస్తున్నానన్నారు. కొండపై గల స్వామివారిని దర్శించుకునేందుకు దివ్యాంగులు, వృద్ధులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొండపైకి రోడ్డు మార్గాన్ని వేసేందుకు నిధులు కేటాయించామన్నారు. శ్రీ కురుమన్న ఆశీస్సులు మా ప్రభుత్వంపై ఉండాలన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా శ్రీ కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆలయ అభివృద్ధి కోసం మరో రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతులు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని దీని దృష్టిలో ఉంచుకుని జాతర మైదానంలో కళ్యాణకట్ట, కళ్యాణమండపం, వసతి సముదాయాలతో పాటు మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ సీఎం రేవంత్‌కు అందజేశారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ, ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఈ రోజు తనకు కురుమూర్తి స్వామి దర్శనభాగ్యం కలగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ దేవస్థానానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయని, పేదల తిరుపతిగా భావించే ఈ ప్రాంత భక్తులు, పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్ర భక్తులు దర్శనం చేసుకుని స్వామివారికి కుండల్లో నైవేద్యం, చాటలతో మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన పాలమూరు జిల్లాలోని కురుమూర్తి దేవస్థానానికి ఘాట్ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని అక్టోబర్ 11న స్థానిక ఎమ్మెల్యే కోరితే నవంబర్ 10న రూ. 110 కోట్ల నిధులతో ఘాట్‌రోడ్డు, ఎలివేటర్ కారిడార్, ఇతర పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. వచ్చే బ్రహ్మోత్సవాల వరకు ఘాట్ రోడ్డును ప్రారంభోత్సవం చేసుకుందామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే దేవస్థానానికి నిధులు మంజూరు చేసి నేడు స్వయంగా శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్‌లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, దేవస్థాన ఛైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కొండలు, గుట్టలు మాయం !



(మొదటి పేజీ తరువాయి)
ఉంటుంది. అయితే ప్రైవేట్ వ్యక్తులు మట్టిని తరలించడానికి తప్పనిసరిగా చట్ట ప్రకారం అనుమతులను పొందాలి. మండలంలోని బిజినేపల్లి, వట్టెం,లట్టుపల్లి, మంగనూరు గ్రామాల్లో మట్టి మాఫియాతో అధికార పార్టీకి చెందిన నేతల మాటున మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు చందంగా సాగుతుంది. సాధారణంగా మట్టి నిల్వలున్న ప్రాంతాలను గుర్తించి దానికోసం ప్రత్యేకంగా టెండర్లను పిలిచిమట్టి అవసరమైన వారికి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని చెల్లించి తరలించాలల్సి ఉంది. దీనికి రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారుల అనుమతితో జరగాల్సి ఉంది. అయితే ఈ తంతు ఏ ఒక్కచోట జరిగిన దాఖలాలు లేవు. దీంతో మట్టి మాఫియాదారులు పలు గ్రామాల సమీపంలోని చెరువులు, గుట్టలు, కొండలను రాత్రింబవళ్ళు తేడా లేకుండా ఇష్టానుసారంగా తవ్వేస్తూ, యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఈ అక్రమ తరలింపును అడ్డుకోవాల్సిన అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడంతో వారిఆగడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోతుంది. దీంతో కోట్లాది రూపాయలను అక్రమ మార్గాన సంపాదిస్తున్నారు. మట్టి అక్రమ రవాణాకు సంబంధిత అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు ఇస్తున్నారని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. మంగనూరు శివారులోని చేగుంట గేటు సమీపంలోని గుట్టను కొన్ని నెలలుగా ఎక్సవేటర్ సాయంతో తవ్వేస్తున్నారు. కర్వెన రిజర్వాయర్ పనుల కోసం వేలాది టిప్పర్ల మట్టిని అక్రమంగా తరలించడంతో ప్రభుత్వానికి లక్షలాది రూపాయల ఆదాయం గండిపడింది. అక్రమంగా మట్టిని తవ్వడమే కాకుండా అమ్మకాల్లో కూడా ధరలు నిర్ణయిస్తున్నారు. గతంలో రూ. 500ల నుంచి రూ. 700లు ఉన్న ట్రాక్టర్ మట్టి నేడు రూ. వెయ్యి నుంచి రూ. 1300ల వరకు అమ్ముతున్నారు. ఇలా నిత్యం ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. మైనింగ్ అధికారులు అనుమతులిస్తే రెవెన్యూ అధికారులు కేటాయించిన కొండ గుట్టల్లో తవ్వకాలు చేపటాల్సి ఉంటుంది. అలాంటివేమి లేకుండానే అధికార పార్టీ నాయకులు మట్టిని తవ్వుకుని సొమ్ము చేసుకుంటున్నారు. తహసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ప్రాంతాల్లో మట్టిని అక్రమ రవాణా సాగిస్తున్నా అటువైపు కూడా చూడకపోవడం విడ్డూరం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టి మాఫియాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**మట్టి తరలింపు మా దృష్టికి రాలేదు..**

మండలంలో అక్రమ మట్టి తరలింపు మా దృష్టికి రాలేదు. కొండలు, గుట్టల్లో తవ్వకాలు జరుగుతున్నట్లు తెలిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించాక బాధ్యులు ఎవరైనా సరే చర్యలు తీసుకుంటాం. ఇందులో ఎవరినీ వదిలిపెట్టం.

**– జనుంపల్లి శ్రీరాములు,తహసిల్దార్ బిజినపల్లి**

# సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్

**ఆత్మకూరు నవంబరు 10 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ పిలుపునిచ్చారు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి కార్మికుల సర్వేలో భాగంగా ఆదివారం రోజు ఆయన మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి 105వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ కు కనీస వేతనాలు అమలు చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సర్వే కొనసాగిస్తున్నామని అందులో భాగంగానే సర్వేను పూర్తి చేసి సిపిఐ శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లుగా ఆయన వెల్లడించారు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కు కనీస వేతనాలు జీవో 60 ప్రకారం చెల్లించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ కాంట్రాక్టు ఏజెన్సీలో మాత్రం కేవలం అరకొర వేతనాలు చెల్లించి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఆత్మకూరు ఏరియాలోని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏజెన్సీ వెంకటయ్య మాత్రం కార్మికుల నాలుగో నెల వేతనాలు ఎగవేసేందుకు ఉన్నతాధికారులతో కలిసి కుట్రలు పన్నుతున్నాడని తద్వారా కార్మికుల జీవితాలు ఆగమ్య గోచరంగా మారనున్నాయని ఆయన అన్నారు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక మారు వేతనాలు పెంచాల్సి ఉన్నప్పటికీ ఏజెన్సీ నాయకులు ముఠాగా ఏర్పడి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఇప్పటికైనా కార్మిక శాఖ అధికారులు స్పందించి రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ కు సానిటరీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్మిక నాయకులు శ్రీకాంత్ బాలకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్

## ప్రాణం ఖరీదు రూ.6లక్షలు

(మొదటి పేజీ తరువాయి)
గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్లు మోటార్ బైకు పై స్పీడ్ గా వెళ్తూ ఏసుదానంను బలంగా ఢీకొట్టారు. ఈ వ్యవహారంలో బైకు నడిపిన వ్యక్తులు మైనర్లు కావడంతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఆదివారం ఉదయం గ్రామంలో ప్రైవేట్ పంచాయతీ పెట్టి ఆరు లక్షల రూపాయలు చెల్లిస్తామని తీర్మానం చేశారు. అదేవిధంగా ఫ్యాక్టరీ ద్వారా చనిపోయిన వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని వాటి ద్వారా వచ్చే మూడు లక్షల రూపాయలను చెల్లిస్తామని కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ ఎజిఎం పాండురంగారావు పంచాయతీ పెద్దలకు హామీ ఇచ్చారు. దీంతో పంచాయితీ పెద్దలు మృతుని భార్య చిట్టెమ్మ కుమారుడు రుబుజాన్లకు తక్షణసాయంగా లక్ష రూపాయలు అందించారు. ఇలా ప్రైవేటు పంచాయతీ పెట్టి ప్రాణానికి వెల కట్టించడంపై గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్

## నన్నూరు నర్సిరెడ్డిని సన్మానించిన నాయకులు

**నారాయణపేట టౌన్,నవంబరు 10 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన నన్నూరు నర్సిరెడ్డిని ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్టు భన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంట్ హుడా కమిటి మెంబర్ రాములు యాదవ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో సన్మానించారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరపున తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా ఎంపికచేయడం అభినందనీయమన్నారు. ఎంపిక పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**నారాయణపేట టౌన్, నవంబరు 10 ప్రభాతవార్త :** అనారోగ్యంతో చికిత్స పొందిన ఉట్కూర్ మండలం పెద్దజట్రం గ్రామానికి చెందిన ఎం. వెంకట్‌రాములుకు మంజూరైన రూ.48 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నందు నామాజీ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సహకారంతో చెక్కు మంజూరు అయిందని నందునామాజీ తెలిపారు. పేద వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందించిన మంత్రి కిషన్‌రెడ్డికి కుటుంబీకులు పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డిపల్లి రాము, మాజీ ఎంపిటిసి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇల్లు కూలిస్తే ఊరుకోం..

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరిక

**వీపనగండ్ల నవంబరు 10 ప్రభాతవార్త :** హైదరాబాదులో హైడ్రా పేరుతో మూసీ నది సుందరీ కరణ ప్రక్షాళన పేరుమీద పేదల ఇల్లు కొలిస్తే సిపిఎం పార్టీ ప్రతి పేద ఇంటిదగ్గర ఎర్రజెండా వాలుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం నాడు సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా వీపనగండ్ల లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో మూసినది సుందరీ కర్ణ ప్రక్షాళన పేరుతో దాదాపు 15, ఇండ్లు పేదలవి ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు అయితే ప్రధానంగా అక్రమాలకు పాల్పడ్డ పెద్దపెద్ద కన్వెన్షన్ లలో ఇండ్ల జోలికి పోకుండా పేదల ఇండ్లు కుల కొడుతున్నారని ఆయన అన్నారు అయితే మూసినది సుందరి కరణ కావాలంటే పేదల ఇండ్లు బుల్డోజర్లు పెట్టి పూల కొడితే సుందరీ కర్ణ కాదు అని మందుల కంపెనీల నుండి వస్తున్న విషపు వాయువు విషపు నీటిని ఆపడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు అంతకన్నా ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ప్రజలు భావించి కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలు అధికారంలోకి తీసుకురావడం జరిగిందని వారు ఇచ్చినటువంటి ప్రజలకు ఆరు గ్యారెంటీలు గాని వాటితోపాటు 420 అనధికారకంగా ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు అలాంటి చర్యలు తీసుకోకపోగా వారు ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చకపోగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాడని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు హైదరాబాదులో బుల్డోజర్లు పెట్టి పేదల ఇండ్లకు వెళితే వాటిని అడ్డుకోవడానికి దేనికైనా సిద్ధమని ఆయన హెచ్చరించారు.



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

అదేవిధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు 18 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేయడం జరిగిందని ఇంకా 12 వేల కోట్లు రుణమాఫీ పెండింగులో ఉండవని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండు లక్షల రుణమాఫీ కలిగినటువంటి రైతులకు మొత్తం అప్పులు మాఫీ చేయాలంటే 31 వేల కోట్ల రూపాయలు అవసరమని మరి వీటి పైన డిసెంబర్ లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నాడని మంత్రులు కూడా ప్రకటిస్తున్నారని ఇది ప్రకటనలు కాకుండా రుణమాఫీ ప్రతి ఒక్కరికి చేసి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు గత విధానాలను అవలంబిస్తే సిపిఎం పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిఘటిస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు. ఈ సభ సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అధ్యక్షతన జరగగా దీనికి ఇంకా ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ భూపాల్ కిల్లె గోపాలు టి సాగర్ తో పాటు రాష్ట్ర నాయకులు హాజరుకాక వీపనగండ్ల మండల కార్యదర్శి బాల్ రెడ్డి,ఏ భాస్కర్ రెడ్డి ,మేకల ఆంజనేయులు, పుట్ట ఆంజనేయులు,మురళి, ఆశన్న,ఈశ్వర్ హాజరయ్యారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో ఛైర్మన్



భూత్పూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో ఛైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి

**భూత్పూర్,నవంబరు 10,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని వెల్కిచర్లలో ఆదివారం సింగిల్ విండో ఛైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో ఛైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పండించిన వరి పంటను అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులు పడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరూరా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. రైతులు వరిని అమ్ముకునేందుకు ప్రైవేట్ వ్యక్తులు, దళారీలను ఎట్టి పరిస్థితుల్లో ఆశ్రయించ వద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయకుమార్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,జిల్లా కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్‌తో పాటు నాయకులు బోరింగ్ నర్సింహులు,దెండి లక్ష్మీకాంత్‌రెడ్డి,సింగిల్ విండో సీఈఓ రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నం

-భూత్పూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్,నవంబరు 10,ప్రభాతవార్త:** గత ఎన్నికల ముందు అందరి దేవుళ్ల మీద ఒట్టేసి, అబద్ధాలు చెప్పి అందలమెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఏ మొహం పెట్టుకుని కురుమూర్తిరాయుడిని దర్శించుకుంటున్నారని బీఆర్ఎస్ భూత్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ విమర్శించారు.సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం కురుమూర్తిరాయుడిని దర్శించుకున్న నేపథ్యంలో బస్వరాజ్‌గౌడ్ ఇతర బీఆర్ఎస్ నాయకులు కలిసి భూత్పూర్‌లో మీడియాతో మాట్లాడుతూ కురుమూర్తిరాయుడి మీద ఒట్టేసి రైతులకు రుణమాఫీ చేస్తానని కొత్తకోట సభలో ప్రసంగించిన సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రుణమాఫీ చేయకుండా ఏ మొహం పెట్టుకుని కురుమూర్తిరాయుడిని దర్శించుకుంటున్నారని ప్రశ్నించారు.ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని మూసీ ప్రక్షాళన ఎందుకు చేపడుతున్నారని ఎద్దేవా చేశారు.ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని,న్యాయబద్ధంగా నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయడం ఎంత వరకు సబబని బస్వరాజ్‌గౌడ్ ప్రశ్నించారు.అధికారం చేపట్టిన రెండు నెలలకే అధికార పార్టీ కాంగ్రెస్‌పై ప్రజలకు వ్యతిరేకత ఏర్పడింది అన్నారు.మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,సత్తూర్ అశోక్‌గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక రంగాల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి

బిసి జాగృతి సేవ వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



సమావేశంలో పాల్గొన్న బిసి నాయకులు

**నారాయణపేట టౌన్,నవంబరు 10 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, ఉపాధి పారిశ్రామిక రంగాల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని బిసి జాగృతి సేవ వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ అన్నారు. ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో బిసి జాగృతి సేన నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు ఎల్ల కుర్మయ్య ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా బిసిజాగృతి సేవ వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి యాదవ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమగ్ర కులగణన అంశాన్ని ఆటకెక్కించి సమగ్ర కుటుంబ సర్వే ద్వారా బిసి గణన చేపడతామని ప్రకటించడం నమ్మశక్యంగా లేదన్నారు. రాష్ట్రంలో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను అమలు చేయకుంటున్నారు, లేని ఎడల బిసి జాగృతి సేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసి జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు ఎల్ల కురుమయ్య, నియోజకవర్గంలో ఉపాధ్యక్షులు గణేష్ ముదిరాజ్, మహేష్, మొగులప్ప, దత్తు, వెంకటేష్, సాయి,తాయా, మల్లేష్, అశోక్, రాజ్, మహేష్, ఆనంద్, రాం, శంకర్ ఉన్నారు.

## సంత స్థలం సాధనకై పోరాడుదాం

**పెబ్బేరు నవంబరు 10 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని ప్రసిద్ధి గాంచిన సంత శ్రీ వేణుగోపాల స్వామి సంత స్థలాన్ని మనం కాపాడుకోవాలి.శాశ్వతంగా పరిష్కరించుకోవాలి అందు వలన నేడు సంత స్థలము సర్వేనెంబర్ 392 , 405 లోని 30 ఎకరాల 19 గుంటల భూమిని ఏ ఇతర ప్రైవేట్ వ్యక్తులకు మార్పిడి గాని రిజిస్ట్రేషన్స్ గాని చేయరాదని స్థానిక తహసిల్దార్ ని కోరుతూ ఉదయం 11 గంటలకు వినతి పత్రం సమర్పించుటకు నిర్ణయించడం అయింది.కావున దయచేసి పెబ్బేరు గ్రామ పెద్దలు,పెబ్బేరు సంత సభ్యులు,పెబ్బేరు అన్ని రకాల వ్యాపారస్తులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు,యువజన సంఘాలు,కుల సంఘాలు,అన్ని పార్టీల నాయకులు, అన్ని యూనియన్ సంఘాలు, పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సంత పరిరక్షణ సమితి సభ్యులు తెలియజేశారు.

## చిన్ననాటి స్నేహితురాలికి ఆర్థిక సాయం



**పెబ్బేరు నవంబరు 10 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ 2001, 2002 పదవ తరగతి స్నేహితులు రాజేశ్వరి వారి కూతురు అలేఖ్య పాపకు వెన్నెముక ఆపరేషన్ జరిగింది. కుటుంబానికి ఆధారంగా ఉండే ఆమె భర్త మరణించారు.కుటుంబం పోషించడం భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం రోజు ఆర్థిక సహాయం 60,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహితులందరూ పాల్గొనడం జరిగింది.

## పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న భూత్పూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు



**భూత్పూర్,నవంబరు 10,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ నాల్గొ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త గద్దం శంకరయ్య కూతురు పుష్పాలంకరణ కార్యక్రమం ఆదివారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి యాదయ్య(జగన్),గద్దం శ్రీనివాసులు,గద్దం రమేష్,మేతరి రాము తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన అచ్చంపేట ఆర్‌డిఓ



సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ మాధవి



కంసాన్‌పల్లిలో పర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ కేశవ్

**ఉప్పునుంతల,నవంబరు 10 ప్రభాతవార్త:** మండలలోని కంసాని పల్లి, ఉప్పునుంతల గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను అచ్చంపేట రెవెన్యూ డివిజన్ అధికారిణి మాధవి, ఉప్పునుంతల తహసిల్దార్ కేశవ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు తగు సూచనలు, సలహాలు అందించారు. ఒక్కొక్క ఎన్యుమరేటర్లు 10 నుంచి 15 ఇళ్ల సర్వే చేయాలని,ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రతిఒక్క ఇంటి సర్వే చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ప్రాథమిక బాలుర పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, వెంకటేష్‌లు సర్వే ముమ్మరంగా చేస్తున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళాలు వేసి వెళ్లిపోవడంతో ఎన్యుమరేటర్లు ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలో చాటింపు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికి చాలా మంది ఇండ్ల వద్ద ఉండకుండా వ్యవసాయ పనులకు వెళ్లిపోవడంతో ఎన్యుమరేటర్లు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలస్థాయి అధికారులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారు. స్థానిక ఎంపిడిఓ మోహన్‌లాల్, తహసిల్దార్ కేశవ్, ఎంఈఓ చంద్రశేఖర్, మండల పంచాయతీ అధికారి నారాయణతో పాటు ఈజీఎస్, ఐకెపి, పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో సర్వేకు కృషి చేస్తున్నారు. గతంలో సమగ్ర సర్వే నిర్వహించినప్పుడు పండగ వాతావరణాన్నితలపించే విధంగానిర్వహించినప్పటికి ఫలితం లేకుండా పోయిందని, ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేపట్ల చాలా మంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సర్వే పట్ల ఎవరికి ఉపయోగం,ఎవరికి నష్టంఅనేసందిగ్ధంలో చాలామంది మొగ్గు చూపడం లేదు. గ్రామాలలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే పట్ల ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

◆జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్

**తెల్కపల్లి,నవంబరు 10 ప్రభాతవార్త:** పత్తి రైతులకు సిసిఐ ప్రకటించిన కనీస మద్దతు ధర ఇవ్వాలని నాగర్‌కర్నూల్ జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం మండల మహాసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున పత్తి పంట సాగు చేశారని అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని దాన్ని సాకుగా చూపుతూ సిసిఐ అధికారులు తేమ పేరుతో మద్దతు ధర ఇవ్వ కుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. దీని ఫలితంగా పత్తి రైతులు మధ్య దళారీలను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సిసిఐ అధికారులు ఎలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పత్తి రైతులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్, మండల కమిటి సభ్యులు నందిపేట భాస్కర్, జగదీష్, విజయగౌడ్, మల్లయ్య, గోరెటి కాశన్న, మైసమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు

**కృష్ణ,నవంబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గత మూడు రోజులుగా బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం 6 గం.ల వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ బొడ్రాయిని ప్రతిష్టించారు. గ్రామ పెద్దల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్టాపన, చండీహోమం,బొడ్రాయి ఊరేగింపు,అభిషేకం తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వృషభ లింగేశ్వర మహాస్వాములు, సోమనాథ్ మహాస్వాములు, పంచమ సిద్ధలింగ మహాస్వాములు, క్షీర లింగేశ్వర మహాస్వాములు ప్రత్యేక ప్రవచనాన్ని భక్తులకు అందించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బి.కొండయ్య, సోమశేఖర్‌గౌడ్ తదితర ప్రజా ప్రతినిధులు, నాభిశిలా విగ్రహం ప్రతిష్టాపన కమిటి సభ్యులు మంజునాథ్, నాగేంద్ర, రతన్, కృష్ణ, సోలాపూర్ నాగేంద్ర, రెడ్డి,బాబు, శక్తిసింగ్ తాకూర్, దిలీప్, జగన్నాథ నాయక్, శంకర్‌నాయక్, సంగప్ప, లక్ష్మిసింగ్ ఠాకూర్, నాగేంద్ర, ప్రజాప్రతినిధులు అంజనమ్మ, సురేష్, శంకరప్ప, కిష్టప్ప, తాయప్పగౌడ్, మహేష్, అరవింద్, నాగేష్ కోరి, నాగరాజుగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి ఘన స్వాగతం



ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మండల కాంగ్రెస్ నాయకులు

**బిజినేపల్లి,నవంబరు 10 ప్రభాతవార్త :** లండన్ వేదికగా జరిగిన వరల్డ్ ట్రావెల్ మార్కెట్ విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి వచ్చిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.రాజేష్‌రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వదేశానికి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అద్భుతమైన ప్రదేశాలు,చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా ఈ వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌లో అంతర్జాతీయ స్థాయిలో తగిన ప్రచారం చేశామని పేర్కొన్నారు. తెలంగాణలోని రామప్ప దేవాలయం, గోల్కొండకోట, చార్మినార్, సోమశిల, బుద్ధవనం, వేయి స్తంభాల గుడి, చారిత్రక వరంగల్‌కోట వంటి ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాల ఛాయచిత్రాల ప్రదర్శనను డబ్ల్యుటిఎం వేదికగా ప్రదర్శించామని చెప్పారు. ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన వారిలో పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, శ్రీనివాస్‌రెడ్డి,మాజీ సర్పంచ్ అమృత్‌రెడ్డి,యువ నాయకుడు మోహన్‌రెడ్డి, రామకృష్ణ తదితరులున్నారు.


## జోనల్ క్రీడలకు సర్వం సిద్ధం



క్రీడలు ఆడేందుకు పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు

**లింగాల,నవంబరు 10 ప్రభాతవార్త:** లింగాల మండల కేంద్రంలో జరగనున్న 10వ జోనల్ క్రీడలకు సర్వం సిద్ధం చేసినట్లు ప్రిన్సిపల్ బాలస్వామి, జోనల్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తెలిపారు. నేడు జరగనున్న జోనల్ క్రీడలు ఆడేందుకు 13 బాలుర గురుకుల పాఠశాలల విద్యార్థులు లింగాల మండల బాలుర పాఠశాలకు చేరుకున్నారు. ఈ క్రీడలకు 26 పీఈటీ, పీడీలు, 13 పాఠశాల, కళాశాల నుంచి 1105 క్రీడల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. క్రీడలకు నిర్వాహణకు 17 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ జోనల్ క్రీడలకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పర్యాటక శాఖ ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతారని తెలిపారు.

## ప్రత్యేక ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి



**ఉప్పునుంతల, నవంబరు 10 ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని తహసిల్దార్ కేశవ్ సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని రెండో రోజైన ఆది వారం తహసిల్దార్ కేశవ్ బూత్ లెవల్ కేంద్రాలను సందర్శించారు. జనవరి 2025 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ సూచిం చారు. మార్పులు, సవరణకు వెలువడిన ఓటరు జాబితాలో అభ్యం తరాలు తెలిపేందు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూతుల వద్ద అందుబాటులో ఉంటారన్నారు. నూతనంగా ఓటరు నమోదుకు ఫారం నంబర్ 6, అక్టోబర్ 29న విడుదల చేసిన ఓటరు ముసాయి దాలో అభ్యంతరాల కోసం ఫారం నంబర్ 7,సవరణల కోసం ఫారం నంబర్ 8 దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ కేశవ్ వివరించారు.

## 15న షాబాద్‌లో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు విగ్రహావిష్కరణ

**ఇటిక్యాల,నవంబరు 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని షాబాద్ గ్రామంలో ఈనెల 15వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు షాబాద్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొ॥ ఖాసిం, అలాగే హైకోర్టు న్యాయవాది కదిరె కృష్ణ హాజరు కానున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మేధావులు, విద్యావంతులు, యువత తరలివచ్చి విజయవంతం చేయాలని గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కోరారు.

## కొనసాగుతున్న ఇంటింటి కులగణన సమగ్ర సర్వే



మునగాలలో ఇంటింటి సమగ్ర సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ నరెందర్

**ఇటిక్యాల,నవంబరు 10 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని శనివారం నుండి ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కులగణన సర్వే నిర్వహిస్తుండగాఆదివారం రెండోరోజుమండలంలో ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహిస్తున్నారు.రెండవ రోజుఇంటింటి సమగ్ర సర్వేను మహ్మద్‌హజార్ మొహియుద్దీన్ కోదండపురం, వేముల, బట్లదిన్నె గ్రామాలలో ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పరిశీ లించారు. తహసిల్దార్ నరెందర్ మునగాల, ఇటిక్యాల గ్రామాలలో సర్వేను పరిశీలించారు.ఈకార్యక్రమంలోఎంఈఓవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి

**బాలానగర్,నవంబరు 10 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిధిలోని మోతిఘనపూర్ గ్రామానికి చెందిన ఖలీమ్ (28) మంగళవారం పోలీస్ స్టేషన్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం పాఠకులకు విదితమే. అయితే ఆదివారం తెల్లవారుజామున ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. తన తల్లిదండ్రులతో గొడవపడి పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఖలీమ్ తనకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నాడు. స్పందించిన పోలీసులు తల్లిదండ్రులను పిలిపించి విచారిస్తామని హామీ ఇచ్చారు. అయితే పోలీస్ స్టేషన్ బయటకు వచ్చిన కలీం పోలీస్ స్టేషన్‌గేటు ఎదుటఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన పోలీసులు బకెట్లతో నీళ్లు పోసి మంటలు ఆర్పి 108 వాహనంలో చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మంగళవారం నుండి ఆదివారం వరకు మృత్యువుతో పోరాడిన కలీమ్ ఆదివారం తెల్లవారుజామున 4 గం.లకు మరణించినట్లు తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**నారాయణపేట టౌన్,నవంబరు10 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని నారాయణపేట మండలం, నారాయణపేట పట్టణంతో పాటు దామరగిద్ద మండలానికి సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పర్ణికరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి సలీం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్దిదారులు సోమవారం మధ్యాహ్నం 2 గం.లకు నారాయణపేట ఆర్డీఓ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గాయాలైన కూలీలను పరామర్శించిన కాంగ్రెస్ మైనార్టీ జిల్లా నాయకులు

**నారాయణపేట టౌన్,నవంబరు 10 ప్రభాతవార్త:** మండలంలోని షేర్నపల్లి గ్రామానికి చెందిన మహిళలు వలస కూలీగా పత్తి తీసేందుకు గ్రామం నుండి మద్దూరుకు వెళుతుండగా అదుపు తప్పి రోడ్డు ప్రమాదంలో కొంతమంది మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన మహిళలను పేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మైనార్టీ జిల్లా సెల్ అధ్యక్షులు మహమూద్ ఖురేషి ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. గాయాలైన క్షతగాత్రులకు మెరుగైనచికిత్స సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. పరామర్శించిన వారిలో పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ

**లింగాల,నవంబరు 10 ప్రభాతవార్త:** ఇంటింటి సమగ్ర సర్వేను ఎంపిడిఓ ఆంజనేయులు పరిశీలించారు. ఆదివారం మండలంలోని అప్పాయిపల్లి, ఎంసీ తండా, శ్రీరంగాపూర్ గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేలో తప్పిదాలు లేకుండా నిర్వహించాలని సర్వే సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ చంద్రశేఖర్, ఆయా గ్రామాల ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## ప్రత్యేక క్యాంపులో 62 కొత్త ఓటర్లుగా నమోదు

**ఇటిక్యాల,నవంబరు 10 ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు కొత్తగా ఓటు నమోదు కోసం 9వ తేదీ నుండి 10వతేదీ వరకు 2రోజుల పాటు స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ప్రత్యేక ఓటు నమోదు క్యాంపులో 62 మంది యువతీ, యువకులు ఓటుహక్కు నమోదు కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు అలాగే ఓటుహక్కు కలిగి చనిపోయిన వారి 13 మంది ఓట్లను కుటుంబ సభ్యుల అనుమతి మేరకు తొలగించినట్లు అదేవిధంగా పేర్లలో తప్పులు సరి చేసుకోవడం అలాగే షిఫ్టింగ్ కోసం 14 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ నరెందర్ తెలిపారు.ప్రత్యేక ఓటర్ నమోదుక్యాంపును ఆదివారం తహసిల్దార్ నరెందర్ నక్కలపల్లి గ్రామంలో పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఆర్ఐ భీమ్‌సేన్‌రావు చాగాపురం, బుడ్డారెడ్డిపల్లి గ్రామాలలో ఓటు నమోదు క్యాంపును పర్యవేక్షించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు బిఎల్ఓలు ఓటు నమోదు ప్రత్యేక క్యాంపులో విధులు నిర్వహించారు.

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**లింగాల,నవంబరు 10 ప్రభాతవార్త :** అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణకు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉల్లంగొండ రాజు, లింగాల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా విదేశీ పర్యటన లండన్ టూరిజం కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసుకుని తిరిగి ఆదివారం హైదరాబాద్ రావడంతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెంచటి శివ, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా శ్రీనివాసులు ఎంపిక

**గద్వాల నవంబరు 10 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా దరూర్ మండల కేంద్రం లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో వ్యాయమ ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న వి, శ్రీనివాసులు రూగ్ బీ గేమ్ రాష్ట్రకో ఆర్డినేటర్ గా నియమితులు అయ్యారు. నియామక ఉత్తర్వులు ఆదివారం రాష్ట్ర ఎస్ జీఎఫ్ కార్యదర్శి రామిరెడ్డి అందజేశారు. అండర్ 17 బాయ్స్ రూగ్ బీ గేమ్ మేడ్చల్ జిల్లా కేంద్రం లో ఈనెల 11,12 తేదిలలో రాష్ట్ర స్థాయి పోటీలు ఉండడం తో రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నియమితులు అయ్యారు. రాష్ట్ర కో ఆర్డినేటర్ గా ఎంపిక కావడం గర్వకారణంఅని అభినందనలుతెలిపారు. ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి, డివైఎస్ఓ ఆనంద్, ఎస్ జీ ఎఫ్ కార్యదర్శి జితేందర్,పిఈటి సంఘము అధ్యక్షులు కృష్ణయ్య ,భరతకుమార్,పిఈటిలు బీసన్న, సతీషకుమార్, రజినీకాంత్, తదితరులు అభినందనలు తెలిపారు.

## పాత కిష్టంపల్లి నుండి మిట్ట నందిమల్ల వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టిన రైతులు



**అమరచింత నవంబరు 10 ప్రభాతవార్త:** అమరచింత మండలంలోని పాత కిష్టంపల్లి నుండి మిట్ట నంది మల్ల గ్రామం వరకు గతుకులమయమైన రోడ్డును మిట్ట నందిమల్ల ఈర్లదిన్నె పాతకిష్టం పల్లి రైతులు ఆదివారం సొంతంగా జెసిబి తో గుంతలను పూడ్చే పని చేపట్టారు. ఈ సందర్భంగా పాత కిష్టం పల్లి రైతులు మల్లారెడ్డి మాట్లాడుతూ మూడు గ్రామాల రైతులు ధాన్యం చెరుకుతో పాటు ఇతర పంటలను తరలించేందుకు ఈ రోడ్డుపై నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలోఈ రోడ్డు పట్టించుకోలేదని ప్రస్తు తమున్నకాంగ్రెస్ ప్రభుత్వము ఈరోడ్డును పట్టించు కోవడంలేదని వాపోయారు. ఎంతకూ ప్రభుత్వం పట్టించు కోకపోవడంతో తామే సొంత ఖర్చులతో ఈ గోతులను పూడుస్తున్నామని మల్లారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, స్పందించి అధికారులు ఈ రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేశారు.

